# వ్యవసాయ శాఖ పత్రికా ప్రకటన

ఈ రోజు (ది.06.02.2019) బి బ్లాక్, సెక్రేటేరియేట్నందు కాన్ఫరెన్స్హాల్లో LIC ఉన్నత స్థాయి అధికారులతోగౌరవ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ. సి. పార్ధసారధిగారి అధ్యక్షతన రైతు భీమా పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్వరితగతిన భీమా క్లెయిమ్లను రైతు నామినీలకు అందిచినందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున LICఅధికారులను, సంభందిత వ్యవసాయ అధికారులను అభినందించారు

ఈ సమీక్షలో రైతుభీమా మార్గదర్శకాల ప్రకారంజిల్లా వ్యవసాయ అధికారులు రైతు చనిపోయిన తేది నుండి 10 రోజుల లోపు క్లెయిమ్ చెల్లింపునకు వారిసంభందిత సమాచారాన్నిత్వరితగతిన పోర్టల్ నందు అప్లోడ్ చెయ్యాలని ఆదేశించారు, మరియు గ్రామాలలో అర్హులైనా రైతులందరి సమాచారాన్ని సేకరించి ఈ భీమా పధకాన్ని వర్తింపచేసే విధంగా చూడాలని కోరారు. ఈ రోజు వరకు ప్రభుత్వం6775చనిపోయిన రైతు నామినీల బ్యాంకు ఖాతాలకు 338.75 కోట్లక్లెయిమ్ ను LIC ద్వారా చెల్లించటం జరిగినది. ఈ క్లెయిమ్ నందు అధిక మొత్తంలో చిన్న, సన్నకారు రైతు కుటుంబాలకున్యాయం జరిగినదని తెలిపారు. ఈ భీమా కార్యక్రమము పైసంభందిత జిల్లా కలెక్టర్లు, వ్యవసాయశాఖ మరియు బ్యాంకు అధికారులతో సమీక్ష జరపాలని సూచించారు. గ్రామాల నందు రైతు భీమాక్లెయిమ్లను ప్రతి AEOరిజిస్టర్ నందు నమోదు చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలోవ్యవసాయశాఖఅడిషనల్ డైరెక్టర్ శ్రీ విజయ కుమార్, డిప్యూటీ డైరెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్లు, LIC ఉన్నతాధికారులు శ్రీ చందర్, శ్రీమతిరజని మరియు nic అధికారులుపాల్గొన్నారు.